**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ. 24.12.2025** **సమయం. 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులో భాగంగా దాదాపు 12 వేల 15 కోట్ల రూపాయల విలువైన మూడు కొత్త కారిడార్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
2. అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను LVM3-M6 ద్వారా ఇస్రో ఈరోజు విజయవంతంగా కక్షలోకి ప్రయోగించింది.
3. ఈ రోజు జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. బీహార్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈరోజు కేవలం 59 బంతుల్లోనే 150 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు.

..............................................................

**REV CABINET - DELHI METRO**

ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులో భాగంగా దాదాపు 12 వేల 15 కోట్ల రూపాయల విలువైన మూడు కొత్త కారిడార్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం తర్వాత సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ... ఈ కొత్త కారిడార్లలో 13 కొత్త మెట్రో స్టేషన్లు నిర్మిస్తారని చెప్పారు. మెట్రో కనెక్టివిటీతో రోజుకు దాదాపు 60 వేల మంది కార్యాలయ సిబ్బందికి, రెండు లక్షల మంది సందర్శకులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గత 11 సంవత్సరాలలో మెట్రో రంగంలో విప్లవాత్మక మార్పులు సంభవించాయని మంత్రి చెప్పారు.

బైట్............

**NSD**

**REV DAY ISRO-BLUEBIRD BLOCK-2**

అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను LVM3-M6 ద్వారా ఇస్రో ఈరోజు విజయవంతంగా కక్షలోకి ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఈ ఉదయం 8 గంటల 55 నిమిషాలకు ఈ ప్రయోగం జరిగింది. దాదాపు 15 నిమిషాల ప్రయాణం తర్వాత, అంతరిక్ష నౌక బ్లూబర్డ్ బ్లాక్-2 వాహనం నుండి వేరుపడి విజయవంతంగా కక్ష్యలోకి చేరింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మాట్లాడుతూ..

**S/B - NARAYANAN**

**NSD**

**PM-ISRO LAUNCH**

ఎల్వీఎం3-ఎం6 మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భారత గడ్డపై నుండి ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహమైన అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అంతరిక్ష నౌకను దాని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఎల్వీఎం3-ఎం6 ప్రయోగం, భారత అంతరిక్ష ప్రస్థానంలో ఒక గర్వించదగిన మైలురాయి అని అన్నారు.

**NSD**

**PREZ GREETINGS**

రేపు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రేమ, కరుణ సందేశాన్ని తెలియజేస్తుందని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. మానవాళి సంక్షేమం కోసం ప్రభువైన యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని ఇది అందరికీ

గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సమానత్వం, సేవ విలువలను మరింత పటిష్టం చేసేందుకు, ప్రజలకు స్పూర్తిని అందిస్తుందని ముర్ము అన్నారు.

**NSD**

**PENSION ADALAT**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులను పరిష్కరించడానికి, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, కుటుంబ పెన్షనర్లకు - పెన్షన్ అదాలత్ ఒక ముఖ్యమైన వేదికగా అవతరించిందని ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల కార్యదర్శి రచనా షా అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన 15వ అఖిల భారత పెన్షన్ అదాలత్‌లో ప్రసంగిస్తూ... రచనా షా... గత 14 సెషన్‌లలో 27 వేలకు పైగా కేసులు స్వీకరించి, దాదాపు 70 శాతం పరిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో, రచనా షా ఏకీకృత ఫించన్ పథకం, గ్రాట్యుటీ నియమాలను కూడా విడుదల చేశారు.

**NSD**

**భూపేంద్ర యాదవ్**

అభివృద్ధి, సుస్థిరత సూత్రం పై ఆధారపడినప్పుడే అర్థవంతంగా ఉంటుందని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అన్నారు. భూ వనరులు పరిమితమని ప్రకృతి పునరుద్ధరణకు భరోసా ఇచ్చేలా స్పష్టమైన ప్రణాళికలు అవసరమన్నారు. ఆకాశవాణి ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ...

**బైట్ .............**

**ఎస్ఎస్ డీ**

**MANDAVIYA YOUTH**

కొత్త జిల్లా యువజన అధికారులు, DYO లు- వికసిత్ భారత్ కోసం యువతకు మార్గదర్శకులు కావాలని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్

మాండవీయ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కొత్తగా నియమితులైన DYO లను ఉద్దేశించి మాండవీయ మాట్లాడుతూ.... యువత వికసిత్ భారత్ భవిష్యత్తు అని పునరుద్ఘాటించారు. కష్టపడి పనిచేయడం, నైతికత, విధి పట్ల నిబద్ధత వల్ల కొత్తగా చేరిన అధికారులు - ప్రతి రంగంలోనూ విజయం సాధించడానికి వీలు కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, కొత్తగా నియమించబడిన DYO లకు మంత్రి నియామక లేఖలను అందజేశారు.

**NSD**

**JOSHI-CONSUMER DAY**

ఈ రోజు జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.... వినియోగదారుల పరిరక్షణ చట్టం, 2019 అమలుపర్చటం ద్వారా వినియోగదారుల వ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చినట్టు చెప్పారు. ఇ-జాగృతి ప్లాట్‌ఫామ్ వినియోగదారులకు ఫిర్యాదులు దాఖలు చేయడానికి, చెల్లింపులు చేయడానికి - వర్చువల్ విచారణలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తుందని పునరుద్ఘటించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఈ నెల 15వ తేదీ మధ్య NCH 30 రంగాలలో 63 వేల 800 ఫిర్యాదులను పరిష్కరించిందని మంత్రి చెప్పారు.

**NSD**

**VAIBHAV SURYAVANSHI -WORLD RECORD**

బీహార్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈరోజు కేవలం 59 బంతుల్లోనే 150 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. పురుషుల లిస్ట్ ఎ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన 150 పరుగుల రికార్డును అధిగమించాడు. 2015లో వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ ఇటువంటి స్కోరు చేయడానికి 64 బంతులు తీసుకున్నాడు. వైభవ్, విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో - అరుణాచల్ ప్రదేశ్‌పై 36 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. లిస్ట్-ఎ క్రికెట్ చరిత్రలో రికార్డు

సృష్టించిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. 14 ఏళ్ల వైభవ్ 2024లో పంజాబ్ తరపున అన్మోల్‌ప్రీత్ సింగ్ 35 బంతుల్లో సెంచరీ చేసిన తర్వాత రెండవ వేగవంతమైన లిస్ట్ ఎ సెంచరీని నమోదు చేశాడు.

**NSD**

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపిది. ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్‌లతో సహా ఈశాన్య భారతంలో కూడా దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌లలో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

**SINGHAL EP-I 24.12.2025**

**REV CABINET - DELHI METRO**

**Union Cabinet has approved three new corridors as part of Delhi Metro's Phase 5 (A) Project worth around 12 thousand 15 crore rupees. These corridors are R.K Ashram Marg to Indraprastha, Aerocity to Airport Terminal -1, and Tughlakabad to Kalindi Kunj.** Briefing media in New Delhi after the cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, with this expansion, the Delhi metro netwok will cross 400 kilometers. He said, 13 new metro stations will constructed. **He said, the R K Ashram Marg - Indraprastha section will be an extension of the Botanical Garden- R.K. Ashram Marg corridor. It will provide Metro connectivity to the Central Vista area, which is currently under redevelopment. Mr Vaishnav informed that the Central Vista corridor will provide connectivity to all the Kartavya Bhawans thereby providing door step connectivity to the office goers and**

**visitors in this area. He said, with this metro connectivity around 60 thousand office goers and two lakh visitors will get benefitted on daily basis.** The Minister said, in the last 11 year, revolutionary changes have been witnessed in metro sector.

(**Byte - Ashwini Vaishnaw)**

**<><>DIPENDRA/ANUPAM/1650**

**SINGHAL EP-I 24.12.2025**

**PREZ GREETINGS**

President Droupadi Murmu has extended greetings to the people on the eve of Christmas. In a message, the President said Christmas is the festival of joy and enthusiasm which conveys the message of love and compassion. She said it reminds everyone of the sacrifice made by Lord Jesus Christ for the welfare of humanity. President Murmu added that the occasion inspires people to further strengthen the values of peace, harmony, equality, and service in the society. She urged everyone to resolve to follow the path shown by Jesus Christ and work towards building a society that promotes kindness and mutual harmony.

<><>Suparna/1717 hrs

**SINGHAL EP I 24.12.25**

**MANDAVIYA YOUTH**

Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya has urged new District Youth Officers, DYOs to lead the youth for Viksit Bharat with Nation-First spirit. Addressing the newly appointed DYOs at the Orientation Ceremony in New Delhi, Mr Mandaviya asserted that the youth are the future of Viksit Bharat. He said that hard work, morality, and commitment towards duty would enable the newly inducted officers to achieve success in every domain of life. He further highlighted the need to tap the demographic dividend, as 65 percent of the population is below 35 years of age. During the event, the Minister also handed over appointment letters to the newly recruited DYOs.